# తెలుగు వాణి

**అధ్యక్షురాలు**
*పద్మిని తమిరిస*
**కార్యదర్శి**
*నళిని రావు*
**సహ కార్యదర్శి**
*లక్ష్మన్న విష్ణుభొట్ల*
**కోశాధికారి**
*రాజి ఆకెళ్ళ*

**కార్యవర్గం**
*పద్మ నాథ్*
*రామ్ డొక్కా*
*విక్రాంత్ రుట్టాల*
*శ్రీనివాస్ దేవరకొండ*
*స్వామి పుణ్యమూర్తుల*
*కృష్ణమోహన్ గొబ్బూరు*

**బాలల కార్యవర్గం**
*గోపాల్ కంచి*
*హర్ష ఓరుగంటి*
*నీహా మండవ*
*సౌమ్య రావు*

**తెలుగు వాణి**
**సంపాదకుడు**
*రామ్ డొక్కా*

**తెలుగుబడి నిర్వహణ**
*మందపాటి సత్యం*

* * *


***TELUGU CULTURAL ASSOCIATION***
***(A registered non-profit Organization)***
**2900 West Anderson Lane, Box # 20-216A**
**Austin, TX 78757-1124**
**Tel: (512) 832-8453**
**FAX: (512) 832-8088**



**http://www.geocities.com/tca_austin** **e-mail: teluguvani@yahoo.com**


మరో సంవత్సరం చరిత్రలో కలిసిపోయి, నూతన భవిష్యత్తుకి ద్వారాలు తెరుస్తోంది. గడచిన సంవత్సరంలో ఎన్నో కష్టాలు, నష్టాలు, యుద్ధాలూ, వివాదాలూ, కన్నీళ్ళూ, కడగండ్లు. వచ్చే సంవత్సరం కోసం ఎన్నో ఊహల ఊయలలు, ఎన్నెన్నో ఎదురు చూపులు. కాలం ఎంతటి కఠినమైన జ్ఞాపకాలను మిగిల్చినా, చాలా వరకూ మరచిపోవాలనిపించేదీ, మరపును పెంచేదీ పాత శకమైతే, క్రొత్త కోరికలను రేకెత్తించేదీ, మంచి మార్పును తీసుకువచ్చేదీ క్రొత్తతరం.

ఆశించినవన్నీ జరిగినా, జరగక పోయినా, ఏటేటా ఆశల తోరణాలు కడుతూనే ఉంటాం, ఇనుమడించిన ఆనందోత్సాహాలతో సంబరాలు చేస్తూనే ఉంటాం. అనుభవ సారాన్ని నెమరు వేసుకొంటూ, క్రొత్త రుచులనూ, క్రొత్త దనాన్ని సాదరంగా మన జీవితాలలోకి ఆహ్వానిస్తూనే ఉంటాం.
ఇదే మన ప్రస్థానం, ఇదే మన మనుగడకి నిర్వచనం, ఇదే మానవ పురోగతికి నిదర్శనం.

నవశకానికి – తొలి పునాదిగా, నవకవనానికి – యిదే నాందిగా,
మధుమాసమరుదెంచె దరహాసములతోడ, శిథిల, వ్యథల భావ శిశిర మరుగ !
నూత్న వత్సరమ్ము నవశోభలను దెచ్చు, సంతోషమును యిచ్చు సకల ప్రభల,
మీదు జీవనమున నవశకంబు వచ్చు, విచ్చు క్రొంగొత్త పరిమళముల మనము,
కోర్కెలీడేరగా, సుఖ శాంతులను బడయ, సార్ద్ర హృదయముతొ నిచ్చు శుభాకాంక్షలివియె !!

**అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలతో. .** **– రామ్ డొక్కా**

The new TCA Committee of 2002 appreciates the trust and confidence placed upon us by the Austin Telugu Community, in electing our team, to represent our cultural and community interests for the year 2002, (ugAdi to ugAdi.). We accept this responsibility with great honor and pride. We'd like to thank all of the previous committees for their diligence in bringing the Telugu Cultural Association of Austin to the level that it is today. We'd like to continue this tradition with renewed enthusiasm & commitment. But this cannot happen in isolation and requires the active participation of the Community. We started out the year with a bank balance of approximately $1850 and will not be able to take this very far, unless all of us chip in and contribute in terms of time and money. We are seeking this voluntary & proactive approach from every member of the community. As we proceed with our agenda for this year, here are a few commitments that we, the new TCA team would like to make in good faith:

1. We'll honor and respect the Constitution and By laws of our Association
2. We'll try to enhance the already present, community's interest in our cultural heritage
3. We'll rise above petty politics to unify the community to the best of our abilities
4. We'll strive to increase the membership and the interest in TCA within & outside the community

Hope all of us will stand together in this endeavor.

**With Best Regars** **Padmini Tamirisa, Chair Person, TCA**

## Ode to TCA 2001 Committee

***- Ravi Mandava***

Hither comes our august **President Mr Rayudu**,
Would know a word or two even about **Xanadu.**
Carry and rally the troops he did like a true general,
Might not hesitate to quell down anything opposing
in a fashion cerebral.

Not far around is our amicable **Treasurer Mr VB Reddy**,
Always a host to many-a-scrumptious feast with **curry & paddy.**
Seldom did a dime slip through unaccounted for in TCA coffers,
Though one might wonder aroma surfeit whether he suffers.

In the midst there is our loquacious **Member Mrs Shanti**,
Outspoken and well spoken that she is **whether pro or anti**.
Efficacy and alacrity were the norms in organizing events,
An occasional word or salvo we'd want to dodge that she
presents.

Just about everywhere is our gregarious **Member Mr Vikrant,**
Tread and plod he would with **many-a-savant**.
"Let there be light and sound!", thanks to his razzle and dazzle,
Albeit we might see smoke on stage from his hustle and bustle.

Around the corner there is our helpful **Member Mrs Uma**,
Handle the tasks she would with energy & **velocity like a puma.**
Coordinate she did several activities for events and stalls;
Perhaps, if one disagrees or differs, alas, one appalls.

Next to us there is our savvy **Member Mr Srinivas**,
Perennially mesmerize us he **doth with e-force alas**.
Clickety clackety, led us to corridors of group e-mail &
home e-page,
Hickory dockery, lest we get e-zapped, better not invoke
his e-rage.

Right among us there is our erudite **Editor Mr Ram**,
An eternal source of perusal pleasure **like a well-oiled cam**.
"Solicit, edit, and publish with diligence" were his constant acts,
Even though, deleted & erased you could be without some
pacts.

Near and dear there is our connoisseur **Artist Mr Murthy**,
Doth shower us his paint brush flashes **brilliant & worthy**.
Catapult us into bliss and serenity he did with many-a-painting,
Without which, might we be coaxed into railing and wailing.

There depart our beloved members of TCA 2001 Committee,
Bidding a farewell and wishing the very best for every attendee.

( Rhyme-and-Meter style poem)

## అద్వైతం

*- విష్ణుభొట్ల లక్ష్మన్న*

వారు చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు (తెనాలి రామకృష్ణ సినిమాలో తాతాచార్యులు గారి లాగా)! అందులో భాగంగా, వారు చాలా కవితలు కూడా రాసారు.

కొన్నాళ్ళకి తొండ ముదిరి ఊసరవెల్లి ఐనట్లు వారు కవిత్వం రాయటం నుంచి తమకి తమే ప్రమోషన్ ఇచ్చుకుని "నేను కవిని ఎలా అయ్యాను? నాలా కవిత ఎలా రాయాలి? నేను కవిత్వం ఎందుకు రాస్తాను? నేను ఇన్ని సాహిత్య ప్రక్రియల్లో ఎలా గొప్పవాడినయాను?" లాటి లోతైన విషయాలమీద ఉపన్యాసాలు ప్రారంభించారు. ఇంతలో "ఇప్పుడు వస్తున్న కవితల్లోని కొత్త తీరులు" అన్న అంశం మీద సాహిత్య గోష్ఠి ఏర్పాటు చేసారు ఆ ప్రాంతపు సాహిత్య సభానిర్వాహకులు. అధ్యక్షుడుగా కవిగారు ఆసనం అలంకరించారు. అందరూ తమ తమ కవితలు చదివారు. కవిగారు మాత్రం తాము అప్పటికే ఐదారు చోట్ల వినిపించి వున్న కొన్ని కవితల్ని ఇంకా వినని వాళ్ళెవరైనా వుంటే వారి ఉపయోగం కోసం మళ్ళీ వినిపించారు. కవితలు చదవటం అయ్యాక, తాము చదివిన కవితల్లోని శిల్పం, వస్తువైవిధ్యం గురించి వక్తలను మాట్లాడమన్నారు నిర్వాహకులు.

మొదటి వక్త ప్రసంగం అయింది. కవిగారు లేచి " ఇదే విషయాన్ని 'ఫలానా' కవితలో రాసాను. అది చదవండి" అని కూర్చున్నారు. రెండో వక్త ప్రసంగం కూడా అయింది. వెంటనే కవిగారు మళ్ళీ లేచి నిలబడ్డారు. "నేను రాసిన 'ఆ' వ్యాసం చదవండి. దాన్లో ఈ విషయాన్ని ఆమూలాగ్రంగా చర్చించాను!" అని చెప్పి కూర్చున్నారు. మూడో వక్త ప్రసంగం తర్వాత కూడ కవిగారు లేచి "నేనురాసిన 'ఈ' కథ చదవండి. దాన్లో ఆ విషయాన్ని అన్ని యాంగిల్స్‌లోంచి సుదీర్ఘంగా చర్చించాను" అని నొక్కి వక్కాణించారు. ఇలాగే సాగింది మిగిలిన సమయం కూడా. ఆఖరి వరసలో కూర్చున్న ఒక వయస్సు మళ్ళినాయన, పక్కనున్న కుర్రాడితో "మన కవిగారు గొప్ప అద్వైతి!" అన్నాడు. "కవిగారికి సాహిత్యంతో పాటు వేదాంతంలో కూడా ప్రవేశముందా?" ఆశ్చర్యపోయాడు కుర్రాడు.

"అబ్బే! కవిగారికి 'నువ్వూ-నేనూ' అన్న తేడా లేదు! అంతా 'నేనే' " అన్నాడు ముసలాయన.
నోరు తెరిచాడు కుర్రాడు.

నీతి: మన గురించి మనం చెప్పుకుంటే అందరూ మన గురించే మాట్లాడుకుంటారు.

## ***Politically Incorrect*** **-Srividya Bhadriraju**

- Why is it that the famous saying always says "Mera Bharat Mahan" (my India is great) instead of "Hamara Bharat Mahan" (***our*** India is great)? It may just be a technicality, but I think it shows the subconscious feelings of Indians to divide on the basis of anything and everything. Not even in a saying are we pretending to be united as a country! Nothing too dramatic, but ironic nonetheless…

- I always found it funny that if you are a Desi College Student that is not majoring in pre-medicine, engineering, or computer science, you're pretty much bound to get the "oh" response when someone asks for your major. I mean, it's great that Indians are in such academically prestigious professions, but these professions will only give you prestige, not power! In order for the Indian community to have any leverage in America, where most of us have lived for a greater part of our lives and will continue to do so, we need to have representatives in the government and individuals that are dedicated to public policy. We can then impact not only America, but India as well and make life better for millions of people across cultural and geographical borders. So parents, if your child says that they want to major in government, public policy, or international relations, don't act like it's some big sin! I know that you're thinking about earning potential, but there are a lot of things that transcend money in our generation. I also know that in your generation, that was your main goal in coming to this country. However, we are fortunate enough to have many other opportunities here than you did. And we are smart enough to think about the future as well…so trust our judgment.

- In almost every Telugu Association "function", the emcee (master of ceremonies a.k.a announcer) always announces in English! Considering it's a "Telugu" gathering, why not use the language?! Most parents fear that the young members won't understand; well, they may not understand every single word but at least they'll be more likely to try if they hear it. And most of today's youth can understand Telugu pretty well, much to the surprise of our parents. Besides speaking in English, a lot of people try to imitate the American accent, except it's so obvious what they're trying to do and doesn't sound too good. And then there are some others who speak Telugu, but it sounds like English anyway as you can't really distinguish the words and it wouldn't make a difference what language they speak. I really don't think that there's a need to invent fake accents and/or languages!

- One of the most annoying facts in the *world*: When some parents and young adults complain constantly about everything that they think is "American" but still choose to live here for 20 yrs. or so! If you hate it here that much, then don't complain about it and do something, like moving back to India. If you're just here to provide a good lifestyle for your kids, then don't complain about it! Take the best of both worlds, and teach your kids to do the same…

- INDIAN STANDARD TIME!!! When the program is supposed to start at 7 pm, it should start by 9 at least! There's a reason why they didn't say that it was going to start at 8 pm, b/c it's supposed to start at 7! Apparently, something unexpected happens and delays the program. But to my knowledge, every single Indian event I've attended has never started on time b/c people never show up on time either. It's like a vicious cycle: programs start late because people come late, but people come late b/c they know that IST is used. Time is not meant to be used arbitrarily! We use it for a specific purpose, and if we're not going to follow it, then we might as well not use it!

*(Author is a graduate student at UT-Austin. Article first appeared in TANA patrika, republished with author's permission – Ed.)*

# తెలుగు సినిమా పద బంధం

కూర్పు - మూర్తి మంథా







(సూచన- పజిల్‌పూరించే ముందు పేజీని అడ్డంగా తిప్పి మొదలు పెట్టండి)

## అడ్డం

1. ఆబాల గోపాలాన్నీ అలరిస్తున్న నేపథ్య గాయకుడు - తబ్బిబ్బయ్యాడు
14. దేవదాసు హీరో కి జగదేకవీరుని కథ స్వర కర్త కి కామన్- అటు నుండి ఇటు
3. రేలంగి తో ఎక్కువ జత కట్టిన హీరోయిన్
16. చిరంజీవి తో చేసిన హీరోయిన్- విష్ణు పత్ని పేరే
4. అమర గాయకుడు
5. -రా-గాల -జా-తర మొదలు పెట్టిన గాయకుని - మిస్స-పుత్రా-మ్మా- ?
17. అటు దిట్టైన తారక మంత్రం
18. రేలంగి సరిజోడు కమెడియన్- నాలుగో అక్షరంలో- మరింత సన్న గా సాగాడు
8. నట కిరీటి, రెండవ భారత ప్రధాని
21. బాపు బొమ్మలకు మాటలు తగిలించే మనిషి - వెనుక నుండి, ఇంటి పేరు లేకుండా
9. పసందైన పాటల సినీ గాయకి ఎల్ ఆర్ తతతతతత
23. రంగస్థలంపైనా, సినిమా తెరపై నటులు చేసేది
12. కృష్ణ కుమారికి కవల లా వుండే, కన్నడ- తెలుగు హీరోయిన్అటునుండి ఇటు బి. స. లేకుండా
25. జి. కృష్ణవేణి చిన్న పేరు
13. హల్లో హల్లో హల్లో జోగినాథం గారా అన్న వెరైటీ విలన్- డైలాగ్‌డెలివెర్యీలో ఈయనకీయనే సాటి
26. కొంత కామెడీ వేషాలు వేసినా, చాలా సినిమాల్లో ఈయనో సైడు విల-నయ్య. .

## నిలువు

1. సు-మధుర గాయని - తబ్బిబ్బయ్యింది
2. తిరగ బడ్డ పాత విలన్
14. తలక్రిందులైన వి. వి. న. సా. ముఖ్యమంత్రి
15. చక్రపాణి తోటి వాడు
27. కే. వి. మహదేవన్‌సమకాలికుడు, రసాలూరు- స్వర-రాజ్య-చక్రవర్తి, నేటి సంగీత దర్శకుడు కోటికి తాండ్రి
6. సన్న ని గొంతులో పల్లవులు పలి-కిన జా-ణ
17. పాత పాటల ఘోష్టు రచయిత
18. జంబలకిడి పంబ, డింకు డమా - కమెడియన్‌పూర్తి పేరు
7. రాజబాబు సరస-నటీమణి
20. రాముడి వేషం కట్టిన హీరో, రాముడు కాదు
10. క్రిందనుండి పైకి "హల్లో హల్లో. . . " రమాప్రభ జతగాడు
22. తలక్రిందులైన జయభేరి హీరో
11. చేతిలో చందమామ చక్రం తిప్పిన నిర్మాత
24. కోనసీమలో ఒక పల్లెటూరిపేరే కాదు, ముత్యాల ముగ్గులో ఒక విలన్‌కూడా. .

**సమాధానాలు - ఆన్‌లైన్‌లో**
**http://www.geocities.com/tca_austin/teluguvani.html**

# ఆస్టిన్ తెలుగు సాంస్కృతిక సంఘం

## చిత్ర భాను నామ సంవత్సర ఉగాది సాంస్కృతిక సంబరాలకు ఆహ్వానం ! !

*Telugu Cultural Association, Austin, invites everyone for the Chitra Bhanu ugAdi cultural program*

*ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, పిల్లల విద్యా ప్రదర్శన పోటీ (**Impact**), పిన్నా పెద్దల ఆట పాటలు,*
*బృంద గానాలు, సామూహిక నృత్యాలు, ఫ్యాషన్ షో, నోరూరించే తినుబండారాలు. .*
*ఇంకా మరెన్నో అలరించే కార్యక్రమాలు మరియు విశేషాలు.*

## Date : April 13th

***6.30 P.M. - 7.30 P.M. (Social Hour/Complementary Snacks)***
***7.30 P.M. - 10.00 P.M. (Cultural Programs)***

**Venue: West View Middle School      Phone Contacts: Swamy (293-4290) or Ram (826-1441)**
**Directions: Going on Loop1-Mopac North, Take Right on Parmer exit,**
**Make a left onto Metric and the school is located about 0.4 miles on the left**

*Be a proud member of TCA, Participate in the cultural activities & Encourage others to join TCA !*
*Together, we can build better communities !!*

***Winter Olympic Games – Pencil/Crayon Sketch by Harsha Gummadi, 6th grade student at Cedar Valley Middle School***




### చిత్ర భాను – శాస్త్రి సవితాల

సీ. శ్రీ రమా మాధవాశీర్వాద బలమున
నిలువ గలిగితిమి నిరుడు గడిపి
కిలకిల కూతలు కిసలయాల సొగసు
నవ వసంతము వచ్చెననుచు దెలిపె
దేవాలయములందు దేవతారాధన
పంచాంగము జదువు పండితుండు
ఉత్సవాలు జరుగు నూరూర సంవత్స
రాదికి జనమనోరంజకముగ
గీ. మతము మరచి మనసు విప్పి మసలుకొనగ
మానవత పెరిగి జనుల మనసు కలియు
బ్రతుకులేరీతి నడచునో భావి దెలుపు
చిత్రములనెన్ని జూపునో చిత్ర భాను ! !

## మీ మాట

మన "తెలుగు వాణి"లో ప్రచురణార్థం మీ రచనలకు యిదే మా ఆహ్వానం. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు వారి జీవన విధానం ప్రధాన యితివృత్తాలుగా మీరు వ్రాసిన కథలూ, కవితలూ మరియు గీతాలను నలుగురితో పంచుకోవటానికి, మీ అభిప్రాయాలను అందరికీ తెలియజేయటానికీ, పదిమందికీ ఉపయోగపడే వార్తలూ, విశేషాలూ, ఆర్టికల్సు సేకరించటానికీ తెలుగు వాణి సదా ప్రయత్నిస్తూ వుంటుంది. దానికి మీ సహాయ సహకారాలు, ప్రోత్సాహమూ చాలా అవసరం. అందుకే కలమూ, కీ-బోర్డూ విదిలించి, కాగితం మీదో, కంప్యూటర్‌లోనో యెక్కించిన మీ రచనలను ఇ-మెయిల్‌ద్వారా ***teluguvani@yahoo.com*** వద్దకు గానీ, ***rdokka@yahoo.com*** వద్దకు గానీ పంపించండి. తెలుగు వాణి ***URL - http://www.geocities.com/tca_austin/teluguvani.html***

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1సు | బ్ర | హ్మ | ణ్యం | బా | 2ల | |
| | | | పి | | | | | నా | |
| | | | శీ | | | 3 గి | రి | జ | |
| 4ఘం | ట | 27సా | ల | | | | | 5రా | 6జా |
| | | లూ | | | 7 ర | | | | న |
| | | రు | | | మా | | | | కి |
| | | 8రా | జేం | ద్ర | ప్ర | సా | ద్ | | |
| | | జే | | | భ | | | | |
| | 9ఈ | శ్వ | రి | | | | | 10బు | |
| | | ర | | | 11చ | | | బా | |
| | | రా | | | క్ర | | | 12జ | రో |
| | | 13పు | రా | ల | పా | గో | పు | రా | |
| | | | | | ణి | | | | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 14పు | రా | ర | శ్వ | గే | 15నా | | | | |
| | రా | | | | | గి | | | | |
| | 16మా | ధ | వి | | | రె | | | | |
| 17మ | రా | | | | | 18డ్డి | 19రే | ణా | మ | ర |
| ల్లా | | | | 20ఫ్ | | | లం | | | |
| ది | | | | నా | | | గి | | | |
| | | 21ణ | మ | ర | ట | క | వెం | | | |
| | | | | హ | | | క | | | |
| | 22 ని | | | | | 23న | ట | న | | |
| | నే | | | 24ము | | | రా | | | |
| 25జ | క్కి | | | క్కా | | | మ | | | |
| | 26అ | ల్లు | రా | మ | లిం | గ | య్య | | | |
| | | | | ల | | | | | | |


***TELUGU CULTURAL ASSOCIATION***
***(A registered non-profit Organization)***
**2900 West Anderson Lane,**
**Box # 20-216A**
**Austin, TX 78757-1124**
**Tel: (512) 832-8453**
**FAX: (512) 832-8088**


చిత్ర భాను నామ సంవత్సర

ఉగాది శుభాకాంక్షలతో